# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
# కేంద్ర కమిటీ

**పత్రికా ప్రకటన**

**జూన్ 18, 2011**

## జూలై 4 నుండి 11 వరకు మధ్య రీజియన్‌లో నిరసన వారాన్ని జయప్రదం చేయండి!
## నారాయణ్‌పూర్ జిల్లా (మాడ్ ప్రాంతం) నడిమధ్యలో నెలకొల్పబోతున్న సైనిక శిక్షణా కేంద్రాన్ని వెంటనే ఆపెయ్యాలి!

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో 750 చదరపు కిలోమీటర్ల వైశాల్యంలో భారత సైన్యం ఒక కౌంటర్-గెరిల్లా శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పబోతున్నది. ఈ ప్రాంతం ప్రాచీన ఆదివాసీ సముదాయానికి పుట్టినిల్లు. గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వం ఈ ఆదివాసుల గురించి అంతరించిపోతున్న మానవ సమాజంగా పేర్కొంటున్నది. నేడు ఇక్కడ ఒక పెద్ద భూభాగంపై సైనిక కేంద్రాన్ని నెలకొల్పడమంటే ఈ ప్రక్రియను మరింత త్వరితం చెయ్యడమే. ఇక్కడి పర్వతాల్లో మావోయిస్టుల అగ్రనేతలు తలదాచుకుంటున్నారనీ, వాళ్లు బాహాటంగా తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారనీ ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం గత ఐదేళ్లుగా ప్రచారం చేస్తూ, దీన్ని సైనిక శిబిరంగా మల్చింది. గత రెండేళ్లుగా ఇక్కడ పాశవిక ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ను నడుపుతున్నది. నేడిక్కడ సైనిక శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పడం వల్ల ఇక్కడి ఆదివాసుల అస్తిత్వానికి తీవ్రమైన ముప్పు ఏర్పడింది. నిజానికి ఇక్కడ నిక్షిప్తమై వున్న విలువైన ఖనిజ సంపదల్ని దోచుకుపోవడమే దీనంతటి వెనుక వాళ్ల అసలు లక్ష్యం. ఇక్కడి ప్రజలు దీన్ని బాగా వ్యతిరేకిస్తున్నారు. ప్రజల తీవ్ర నిరసనను అణిచేసే కుట్రలో భాగంగానే సైన్యాన్ని దించారు. మా పార్టీ దీన్ని తీవ్రంగా ఖండిస్తోంది. దీనికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాల్ని తీవ్రతరం చేయాలని మా పార్టీ ప్రజలకు పిలుపునిస్తున్నది.

మాడ్ ప్రాంతంలో సైనిక శిక్షణా కేంద్రం స్థాపన ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 4 నుండి 11 వరకు మధ్య రీజియన్‌లో - ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్-ఒడిషా సరిహద్దు ప్రాంతంలో నిర్వహించబోయే 'నిరసన వారాన్ని' విజయవంతం చేయాలని మా పార్టీ పిలుపునిస్తున్నది. ఈ నిరసన వారాన్ని విజయవంతం చేయాల్సిందిగా మా పార్టీ భారత ప్రజానీకానికీ, ప్రజాస్వామ్యప్రియులందరికీ, ఆదివాసుల శ్రేయోభిలాషులకూ విజ్ఞప్తి చేస్తున్నది.

దోపిడీ పాలక వర్గాల ప్రయోజనాల కోసం ఆదివాసీ ప్రజలకు వ్యతిరేకంగా యుద్ధం చేయవద్దని భారత సైనిక జవాన్లకు మా పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది. మావోయిస్టుల పేరుతో ఆదివాసీ ప్రజలపై కాల్పులు జరపొద్దని మా విజ్ఞప్తి.

Pratap

Abhay

**(ప్రతాప్)**
**అధికార ప్రతినిది**
**మధ్య రీజియనల్ బ్యూరో**
**సీపీఐ (మావోయిస్టు)**

**(అభయ్)**
**అధికార ప్రతినిధి**
**కేంద్ర కమిటీ**
**సీపీఐ (మావోయిస్టు)**